ఐడీవోసీలో సెమీ క్రిస్మస్ వేడుకలు

కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): ఐడీవోసీలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం కేక్ కట్ చేసి ప్రారంభించారు. అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, సీపీవో సంజీవరావు, ఏవో రమాదేవి పాల్గొన్నారు.

మూతపడ్డ మండల విద్యావనరుల కేంద్రాలు

తెరుచుకోని మండల విద్యా వనరుల కేంద్రం

ఆళ్ళపల్లి/గుండాల, డిసెంబర్ 21: పక్షం రోజులుగా సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తుండడంతో ఆళ్ళపల్లి, గుండాల మండల విద్యావనరుల కేంద్రాలు మూతపడ్డాయి. సమ్మెలో భాగంగా జీవో కాపీ వచ్చే వరకు విధుల్లో చేరేది ఉద్యోగులు తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం అందరినీ రెగ్యులర్ చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

యాంటీ నార్కోటిక్స్ డ్రగ్స్ డాగ్‌తో తనిఖీ

డాగ్‌తో తనిఖీ చేస్తున్న సీఐ, పోలీస్ సిబ్బంది

టేకులపల్లి, డిసెంబర్ 21: మండలంలోని వాగొడ్డు తండా, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, బీ-కాలనీలో యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ డాగ్ టీంతో సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ సిబ్బంది శనివారం తనిఖీలు నిర్వహించారు. గంజాయి దుష్పరిణామాలపై వాగొడ్డు తండా గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

ఒత్తిడిని అధిగమిస్తేనే ఉత్తమ ఫలితాలు

మాట్లాడుతున్న కోటేశ్వరరావు

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 21: మానసిక ఒత్తిడిని అధిగమిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని స్థానిక వ్యవసాయ కళాశాల ఆచార్యుడు కె.కోటేశ్వరరావు అన్నారు. ఒత్తిడి లేకుండా వార్షిక పరీక్షలు ఎలా రాయాలన్న అంశంపై ఆయన శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కె.అరవిందబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఒత్తిడిని అధిగమించడం, సమయ పాలన, సరైన నిర్ణయం- ఈ మూడింటిని విద్యార్థులు సక్రమంగా అవగాహన చేసుకుని ముందుడగు వేయాలని, అప్పుడు మాత్రమే ఎవరికి వారు తమ జీవితానికి తామే 'గేమ్ చేంజర్స్'గా మారతారని అన్నారు. డి.సర్సింహారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ధ్యాన దినోత్సవం

అన్నపురెడ్డిపల్లి: ధ్యానం చేస్తున్న విద్యార్థులు

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 21: ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శనివారం ధ్యానం చేశారు. ఎంఈవో ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాల్వంచ, డిసెంబర్ 21: కేటీపీఎస్ ఏడోదశ యాజమాన్యం, కేటీపీఎస్ ఏ-కాలనీ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో డీఏవీ స్కూల్, కేటీపీఎస్ కాంప్లెక్స్ అభ్యుదయ స్కూల్ విద్యార్థులు ధ్యాన దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఏడో దశ సీఈ పాలకుర్తి వెంకటేశ్వరరావు, ఎస్ఈలు ఎం.శ్రీనివాసరావు, యుగపతి, నైస్ షాజీ, రమ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సింగరేణి వేడుకలను విజయవంతం చేయండి

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 21: ఈ నెల 23న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సింగరేణి ఆవిర్భావ వేడుకలు జరుగుతాయని జీఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ) శ్రీనివాస్ చెప్పారు. వీటిని కార్మికులు, ప్రభావిత ప్రాంత ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఆయన శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని హెచ్ఆర్‌డీ కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్య అతిథిగా సంస్థ సీఎండీ ఎన్.బలరాం పాల్గొంటారని చెప్పారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ వేడుకల పోస్టర్ ఆవిష్కరించారు. అధికారులు అజయ్‌కుమార్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **SINGARAPU SRINU** S/o. Mallaiah, **Aged :** 38Years, **Occ:** Cooli, **R/o.** H.No. 20-4-103, Hamali Colony, Palvoncha Town and mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC bearing H.No.20-4-103 (Part) (PTIN NO 1108005604) with a plinth area of 200 Sq.Feet in the house site of an extent of 113.24 Sq Yards or 94.68 Sq.Meters situated with in Municipality limits at Hamali Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District, SRO Limits of Kothagudem, bounded by: **EAST:** Remaining House of Donor (H.No.20-4-103), **WEST:** House of Bujjamma, **NORTH:** Municipal Road, **SOUTH :** House of Sammaiah.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:21.12.2024

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పాల్వంచ రూరల్, డిశంబర్ 21: షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. మండలంలోని యానంబైలుకు చెందిన బుడగం నాగేశ్వరావు దంపతులు శనివారం బయటకు వెళ్లారు. ఆ తర్వాత కొద్దిసేపటికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆ ఇంటి నుంచి మంటలు వచ్చాయి. వాటిని ఆర్పేందుకు స్థానికులు ప్రయత్నించారు. నాగేశ్వరావుకు సమాచారమిచ్చారు. ఆయన నుంచి వివరాలను రూరల్ ఆర్ఐ హచ్చా తెలుసుకున్నారు. మొత్తం నష్టం విలువ రూ.1.13 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ముక్కోటి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలి

ఆర్డీవో దామోదర్‌రావు

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో దామోదర్‌రావు

భద్రాచలం, డిసెంబర్ 21: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాల్లో భాగంగా తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనానికి సంబంధించి ఏర్పాట్లు జనవరి 6వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో దామోదర్ రావు అన్నిశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ముక్కోటి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు తమకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేలా విధులు నిర్వర్తించాలన్నారు. పోలీసుశాఖ సమన్వయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయని, లాడ్జీ, హోటళ్ల యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించాలన్నారు. ఆలయ పరిసరాల్లో సీసీ టీవీల ఏర్పాటుకు సంబంధించి పనులు ప్రారంభించాలన్నారు. భద్రాచలం, పర్ణశాల దేవాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలని, భక్తులు మహోత్సవాలను వీక్షించేలా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని, హంసవాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈఈని ఆదేశించారు. పట్టణంలో, పర్ణశాలల్లో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ఎంపీడీవో, తహశీల్దార్‌లు చూసుకోవాలన్నారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలు, జిల్లాలో ప్రముఖ దర్శనీయ స్థలాలు, ఎవరైనా భక్తులు తప్పిపోతే తెలియచేసేలా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. తెప్పోత్సవం, వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధికి రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపేలా సాంస్కృతిక కార్యక్రమాలు, గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్, ఐటీడీఏ పీవోలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. సమావేశంలో ఇన్‌చార్జ్ ఏఎస్పీ రవీందర్‌రెడ్డి, దేవస్థానం ఈవో రమాదేవి, వివిధ శాఖల డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో గణిత దినోత్సవం

ఇల్లెందు రూరల్: మాట్లాడుతున్న ప్రొఫెసర్ చిన్నప్పయ్య

దమ్మపేట, డిసెంబర్ 21: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు.. శనివారం మండలవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గణిత దినోత్సవంగా జరిగాయి. దమ్మపేటలోని గీతాంజలి పబ్లిక్ స్కూల్‌లో జరిగిన వేడుకలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు, అశ్వారావుపేట వీకేడీవీఎస్ రాజు కళాశాల మ్యాథ్స్ లెక్చరర్లు సాధు కృష్ణ, మోహన్, ప్రిన్సిపాల్ వెంకటరత్నం, కరస్పాండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి, డిసెంబర్ 21: టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యాయులు స్వరూప, సురేష్, రాణి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం, డిసెంబర్ 21: ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించాలని, క్విజ్ పోటీలు గణితానికి పట్టుగొమ్మలని సర్సాపురం పాఠశాల హెచ్ఎం, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. శనివారం గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు గణిత డిపార్ట్‌మెంట్ హెడ్ సోయం కృష్ణ ఆధ్వర్యంలోక్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 21: ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకలో రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ వై.చిన్నప్పయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. గణిత మేధావి రామానుజన్ అసాధారణ ప్రతిభను, గణిత శాస్త్ర ప్రాధాన్యాన్ని వివరించారు. అధ్యాపకులు సరిత, ప్రభాకర్‌రావు, డాక్టర్ శ్రీదేవి, పి.కృష్ణవేణి, వెంకటేశ్వర్లు, డాక్టర్ రాకేష్ శ్రీరామ, శేఖర్, రాజు, ఈశ్వర్, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 21: రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం గణిత దినోత్సవాన్ని హెచ్ఎం ప్రభుదయాళ్ నిర్వహించారు. గణితంపై క్విజ్ పోటీ నిర్వహించారు.

భద్రాచలం, డిసెంబర్ 21: గణిత పితామహుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్‌బాబు మాట్లాడుతూ.. గణిత మేధావి జయంతి సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శన ఎంతో ఉపయోగకరమన్నారు. పలు అంశాలపై క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు రాఘవేంద్ర, విజయ స్పాన్సర్స్ చేయగా రామ్మోహనరావు, రాజా శ్రీనివాస్ బహుమతులు అందజేశారు.

బూర్గంపహాడ్, డిసెంబర్ 21: మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ పాఠశాలలో శనివారం గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బాపూజీ, నేతాజీ, రవీంద్రనాథ్‌ఠాగూర్ టీంల విద్యార్థుల మధ్య నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గణిత ప్రదర్శనను పర్యవేక్షించి విద్యార్థులను అభినందించి విజేతలకు బహుమతులు అందజేశారు.

సింగరేణి డైరెక్టర్ పర్యటన


ఓసీ పరిశీలిస్తున్న వెంకటేశ్వర రెడ్డి

టేకులపల్లి, డిసెంబర్ 21: సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డెరెక్టర్ జి.వెంకటేశ్వర రెడ్డి శనివారం ఇల్లెందు ఏరియా కోయగూడెం ఉపరితల గనిలో పర్యటించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్ వివరాలను జీఎం వీసం కృష్ణయ్య నుంచి తెలుసుకున్నారు. ఎస్‌వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, మేనేజర్ సౌరబ్ సుమన్, సర్వే ఆఫీసర్ గంగాధర్ రావు, సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు క్రీడాపోటీలు

టేకులపల్లి, డిసెంబర్ 21: సింగరేణి దినోత్సవం సందర్భంగా మహిళలకు శనివారం స్థానిక సింగరేణి కాలనీలో క్రీడాపోటీలను సేవా సమితి అధ్యక్షురాలు వీసం రమ, లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీవాణి ప్రారంభించారు. కేపోసీ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకల ఏర్పాట్ల పరిశీలన

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 21: సింగరేణి ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను జేకే కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో ఇల్లెందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య శనివారం పరిశీలించారు. ఎస్‌వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం నాగరాజు నాయక్, పర్సనల్ డీజీఎం జీవీ మోహన్‌రావు, సివిల్ డీజీఎం రవికుమార్, ఇంజినీర్ నర్సింహరాజు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

ఇల్లెందు: అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

పాల్వంచ: అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న కొత్వాల

ఇల్లెందు, డిసెంబర్ 21: అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను శనివారం ఇల్లెందులో సీపీఎం నాయకులు దహనం చేశారు. పోతినేని సుదర్శన్, బి.వెంకట్, డాక్టర్ మిడియం బాబురావు, అన్నవరపు కనకయ్య, నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ, డిసెంబర్ 21: అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ, పాల్వంచలోని అంబేద్కర్ విగ్రహానికి మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శనివారం పాలాభిషేకం చేశారు. నాయకులు జాలె జాన కీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, మహిపతి రామలింగం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర్‌రావు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు


స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, డిసెంబర్ 21: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఇదిలా ఉండగా ఆదివారం కృతిక దీపోత్సవం సందర్భంగా నిత్యకల్యాణం ఉండదని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు.

భద్రాద్రి రామయ్యకు వెండి పళ్లెం బహూకరణ

వెండి పళ్లెం ఉద్యోగులకు అందిస్తున్న భక్తులు

భద్రాచలం, డిసెంబర్ 21: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి అమెరికాకు చెందిన భక్తుడు శనివారం వెండి పళ్లెం బహూకరించారు. అమెరికాకు చెందిన భక్తుడు సందీప్, శాంతి దంపతులు 648 గ్రాములతో తయారు చేయించిన వెండి పళ్లేన్ని ఆలయ ఉద్యోగులు, అర్చకులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ నమూనా గృహానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, డిసెంబర్ 21: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రక్రియలో భాగంగా మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు తెల్లం సీతమ్మ, అశోక్‌కుమార్, అశోక్, రెవెన్యూ సిబ్బంది, లంకా అబ్బులు, సత్యాలు, తోట రమేష్, సోడి తిరుపతిరావు, కోడి చంటి, నరేంద్ర, శేఖర్, శ్రీకాంత్, శేఖర్ పాల్గొన్నారు.

ముక్కోటి ఆహ్వాన పత్రిక అందజేత

భద్రాచలం, డిసెంబర్ 21: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరుగనున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాల ఆహ్వాన పత్రికను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దంపతులకు శనివారం ఆలయ ఈవో రమాదేవి అందజేశారు.

ఖమ్మం తరలిన టీఎన్‌టీయూసీ మిత్రపక్షాలు

ఖమ్మం లేబర్ కార్యాలయానికి తరలివెళుతున్న టీఎన్‌టీయూసీ మిత్రపక్షాలు

బూర్గంపహాడ్, డిసెంబర్ 21: సారపాక ఐటీసీ పీఎస్‌పీడీలో త్వరలో జరుగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించి ఖమ్మం కలెక్టరేట్ వద్ద డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి శనివారం సారపాక నుంచి 80 కార్లలో ర్యాలీగా తరలివెళ్లారు. ఈ ర్యాలీని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, గుర్తింపు సంఘం అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు.

సందెళ్ల రామాపురం పాఠశాలలో ఆహారోత్సవం

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న హెచ్ఎం మాన్‌సింగ్

బూర్గంపహాడ్, డిసెంబర్ 21: మండల పరిధిలోని సందెళ్ల రామాపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులు ఇంటి వద్ద వంటకాలు చేసుకుని పాఠశాలకు తీసుకువచ్చారు. ఆహారోత్సవంలో విద్యార్థిని టి.భాగ్యలక్ష్మి అన్ని పోషకాలు కలిగిన రాగి లడ్డూలు తయారుచేసి ప్రత్యేకత చాటుకుంది. ఆ విద్యార్థినికి హెచ్ఎం బహుమతి అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వి.నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు

అశ్వాపురం, డిసెంబర్ 21: మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొండా వీరయ్య శనివారం కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. ఈ ఘటనలో వీరయ్య రెండు కాళ్లు విరిగిపోయాయని స్థానికులు తెలిపారు. క్షతగాత్రుడిని వెంటనే అంబులెన్స్‌లో భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

అశ్వాపురం, డిసెంబర్ 21: ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎటపాక గ్రామానికి చెందిన సాయిచరణ్(18) పల్సర్ బైక్‌పై మొండికుంట వైపు నుంచి అశ్వాపురం వైపు వెళుతుండగా సీతారాంపురం ప్రభుత్వ పాఠశాల సమీపంలో మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(టీఎస్28పీబీ4683) ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయిచరణ్ అక్కడికక్కడే మృతిచెందగా బైక్‌పై ప్రయాణిస్తున్న మరో ఇద్దరు అమ్మాయిలు మోక్షజ్ఞ, తపస్వి గాయపడ్డారు. వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్న సీఐ అశోక్‌రెడ్డి క్షతగాత్రులను మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన బస్సు, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

భద్రాచలం, డిసెంబర్ 21: పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ పరిధిలో దొరికిన పర్సును ఓ వ్యక్తి పోలీసుల సాయంతో పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించాడు. వివరాలిలా ఉన్నాయి.. పట్టణంలో రగ్గులు, స్వెట్టర్లు విక్రయిస్తూ జీవనం సాగించే రాజేష్‌కు రోడ్డుపై పర్సు దొరికింది. దాంట్లో రూ.15వేలు, బంగారు ఉంగరం, ఒక జత వెండి పట్టీలు, మెట్టెలు ఉన్నాయి. పర్సులో ఉన్న కాగితంలో ఉన్న ఫోన్‌నెంబరు ఆధారంగా బాధితురాలిని రాజేష్ సంప్రదించి శనివారం సదరు పర్సును పట్టణ ఎస్సై విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాధితురాలికి అప్పగించారు. పర్సు పోగొట్టుకున్న మహిళ ఎటపాక మండల పరిధిలోని గొమ్ముకోయగూడెంకు చెందిన పెనుబల్లి జయమ్మగా పోలీసులు తెలిపారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మణుగూరు టౌన్, డిసెంబర్ 21: కేంద్ర ప్రభుత్వం రెండు రకాల ఇన్సూరెన్స్ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం ఆయన వివరాలు వెల్లడించారు. బ్యాంకు ఖాతా కలిగిన వారు, 18-70 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులని, ఈ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహిళలకు క్రీడా పోటీలు

క్రీడాపోటీల్లో పాల్గొన్న అధికారులు, మహిళలు

మణుగూరు టౌన్, డిసెంబర్ 21: సింగరేణి డే వేడుకల్లో భాగంగా మణుగూరు పీవీ కాలనీలోని భద్రాద్రి స్టేడియంలో మహిళలకు, బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ముఖ్య అతిథిగా ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రాంచందర్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మహిళల్లో అంతర్గతంగా ఎంతో శక్తి దాగి ఉంటుందని, వారు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.

ప్రభుత్వ భూమి పరిశీలన

పర్ణశాల, డిసెంబర్ 21: మండలంలో త్వరలో నిర్మాణం కాబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు పెద్దనల్లబెల్లి, చిన్నబండ్రేవు గ్రామాల సరిహద్దులో ఉన్న సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని దుమ్ముగూడెం తహసీల్దార్ అశోక్ కుమార్ పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి సుమారు 30 ఎకరాల భూమిని గుర్తించి సర్వే చేసి హద్దులు గుర్తించామన్నారు. భూమి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు.

పశువులను తరలిస్తున్న వాహనం స్వాధీనం

పాల్వంచ రూరల్, డిశంబర్ 21: భద్రాచలం నుంచి పశువులను అక్రమంగా తరలిస్తున్న మినీ వ్యాన్‌ను ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం మండలంలోని సోములగూడెం క్రాస్‌రోడ్డు స్వాధీనపర్చుకున్నారు. వ్యాన్ సహా ఆరు ఆవులు, నాలుగు ఎద్దులను స్వాధీనపర్చుకున్నారు. పట్టణంలోని మంచికంటి నగర్ వద్దనున్న గోశాలకు పశువులను తరలించారు. వ్యాన్ డ్రైవర్ పరారయ్యాడు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు, డిసెంబర్ 21: స్థానిక పీహెచ్‌సీలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలన్న డిమాండుతో అక్కడ సీపీఐ నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు డాక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం ఇచ్